## రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వం, రాహుల్ గాంధీ పేరిట పూజలు
- జాతరలో చిన్న నాటి మిత్రులతో కలిసి మిఠాయిలు కొనుక్కొని సందడి
- మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 27 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# టేబుల్ టెన్నిస్ క్రీడకు బంగారు భవిష్యత్తు...

- ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా.ప్రదీప్ కూరపాటి
- టీటీలో రాణించాలి....మిస్ ఇండియా విజేత డా. పిడమర్తి స్నిగ్ద
- జాతీయ స్థాయిలో ఖమ్మానికి పేరు తీసుకురావాలని పిలుపు



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో మిస్ ఇండియా డాక్టర్ పిడమర్తి స్నిగ్ధ, ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్

టేబుల్ టెన్నిస్ జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను అభినందించారు. పట్టణాలకే పరిమితమైన టేబుల్ టెన్నిస్ క్రీడా ఖమ్మం లో ఈ స్థాయిలో జరగడం ఆశ్చర్యం గురిచేసిందని వారు అన్నారు. డా.పిడమర్తి స్నిగ్ధ మాట్లాడుతూ. తాను ఎక్కువగా విదేశాల్లో ఉండటం వలన టేబుల్ టెన్నిస్ తరచూ ఆడుతూ ఉండేదాన్ని ఖమ్మం నివాసిగా మేము చదువుకున్న రోజుల్లో టేబుల్ టెన్నిస్ ఎక్కువ ఆదరణ లేదని కానీ ఈరోజు ఈ చిన్నారుల టేబుల్ టెన్నిస్ క్రీడలను చూసి ఆశ్చర్యానికి గురయ్యానని భవిష్యత్తులో ఖమ్మం పట్టణానికి తెలంగాణ రాష్ట్రానికి టేబుల్ టెన్నిస్ లో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని పిడమర్తి స్నిగ్ధ తెలిపారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయిలో రాణించిన ఖమ్మం మరియు తల్లాడ క్రీడాకారులకు పిడమర్తి స్నిగ్ధ షూస్ బహుకరించి అభినందించారు.

డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ... ఖమ్మం పట్టణం నుంచి జాతీయస్థాయి ఒకటో నెంబర్ క్రీడాకారుడు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుంచి తర్ఫీదు పొంది ఉన్నత శిఖలు అధిరోహించ డానికి చూసి ఆశ్చర్యం గురవుతు న్నానని ఈ క్రీడకు అత్యంత మిగతా 2లో..

## అట్టహాసంగా ప్రారంభమైన రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీలు

- ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు
- 40 ఏళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న గ్రామీణ క్రీడలు
- నేతాజీ యువజన సంఘం ను అభినందించిన డిప్యూటీ సీఎం
- నేరడ శివాలయంలో భట్టి దంపతుల ప్రత్యేక పూజలు

5



## ఏపీలోని ప్రగడవరంలో ఎంపీ వద్దిరాజు దంపతుల పూజలు



4



## నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో సంచలనం

- టాప్ సీడ్ పరాజయం

2

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

2



# రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వం, రాహుల్ గాంధీ పేరిట పూజలు
- జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి
- మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు.







ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక గుంటు మల్లన్న సన్నిధిలో... ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి ఖమ్మం కాల్వొడ్డున ఉన్న గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు బుధవారం తెల్లవారుజామున మల్లేశ్వర స్వామిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ కమిటీ ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. వారితో పాటు యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## ఎంపీ వద్దిరాజు దంపతులు తీర్థాల సందర్శన





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.మహా శివరాత్రి సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి బుధవారం ఉదయం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వారు మహాదేవుడికి కొబ్బరికాయలు కొట్టి,శివలింగానికి గజమాల వేసి, పంచామృతాలతో అభిషేకం చేశారు.వేద పండితులు ఎంపీ రవిచంద్రను కండువాతో సత్కరించి,పుణ్య దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట ఆయన చిరకాల అభిమానులు సుంకర చిరంజీవి,కిరణ్,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్,ఆకుల పోతురాజు తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి





సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఒలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రిక్విజిషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపరెంటెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కామాక్షి కోళ్ల వర్తక సంక్షేమ సంఘం పట్టణ చికెన్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పారా సత్యనారాయణ ఆధ్వర్యంలో కామాక్షి కోళ్ల వర్తకుల సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణం చికెన్ సెంటర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ లను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య చేతుల మీదుగా ఆవిష్కరించారు . చికెన్ ను తింటున్న వాళ్లు 45 డిగ్రీల ఎక్కువ వేడిలో ఉడికించి తినాలని సూచించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పారా సత్యనారాయణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బర్డఫ్లూ గా వస్తుందని దాన్ని కొక్కెర రోగం అంటారు . 2004లో డాక్టర్



వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వచ్చినప్పుడు కూడా చికెన్ మేళ నిర్వహించి ప్రజల్లో చికెన్ తినడం పై అవగాహన కల్పించారు . అలాగే మేము కూడా పదివేల మందికి చికెన్ పకోడీ , చికెన్ ఫ్రై , రెండు గుడ్లను పంచే ప్రోగ్రాం త్వరలో సర్దార్ పటేల్ స్టేడియంలో కానీ , పెవిలియన్ గ్రౌండ్లో కానీ ఖమ్మం నగరం పట్టణంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తాము అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్కె ఇబ్రహీం , వైస్ ప్రెసిడెంట్ కే శ్రీనివాసరావు , వైస్ ప్రెసిడెంట్ టి శ్రీనివాసరావు , కోశాధికారి వి రాము , జాయింట్ సెక్రెటరీ జనార్దన్ రావు , అబ్దుల్ నబి , గౌరవ సలహాదారులు ఎస్కె జానీ మియా , ఈసీ నంబర్ ఎస్ కె షకీల్ , ఆకుల మధుపాల్ రెడ్డి , యుగంధర్ రెడ్డి , ముత్తలపాటి రాము , బి సత్యనారాయణ , హనుమంతరావు , కల్వకుంట్ల వాసు , మధు , నరేష్ , శ్రీనివాస్ , బాబ్జీ , మధు , ఎస్కె మున్నా , ఆర్ హరి , శేషగిరిరావు , వీరభద్రరావు , ఎస్.కె యాసిన్ , సిహెచ్ సాంబశివరావు , రాధాకృష్ణ , ఎస్కె కాజా , ప్రవీణ్ కుమార్ , అమ్మ రమేష్ , స్నేహ కృష్ణ , ఎస్వీఎన్ అశోక్ , ఎస్.కె ఇబ్రహీం , ఎస్కె ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం





**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక కూసుమంచి శివాలయంలో ఎంపీ వద్దిరాజు దంపతుల పూజలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి పుణ్య దంపతులు ఖమ్మం జిల్లా కూసుమంచి గణపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర - విజయలక్ష్మి దంపతులు కొబ్బరికాయలు కొట్టి శివపార్వతులకు భక్తి ప్రపత్తులు,గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారికి జ్ఞాపికలు అందజేసి,కండువాలతో గౌరవించారు,తీర్థ ప్రసాదాలిచ్చి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు ఉన్నారు.

## శైవ క్షేత్రాలలో ఆర్జేసి కృష్ణ ప్రత్యేక పూజలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలోని స్వయంభూ గుంటు మల్లేశ్వర స్వామి,తెల్దారు పల్లిశైవ క్షేత్రంలలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బిఆర్ఎఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి కృష్ణ దంపతులు, కూతురు డా.జి.ధాత్రి విశేష అభిషేకాలు నిర్వహించారు. బుధవారం వేకువ జామున ఆలయానికి వెళ్లిన వారు శివ లింగానికి అర్చన, అభిషేకాలు నిర్వహించారు.

# ఏపీలోని ప్రగడవరంలో ఎంపీ వద్దిరాజు దంపతుల పూజలు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రగడవరంలో ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి పుణ్య దంపతులు బుధవారం మధ్యాహ్నం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం చేరుకుని శ్రీశ్రీశ్రీ విజయశంకర బాల కనకదుర్గాదేవి శివ పంచాయతన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రం మాత ఆధ్వర్యాన వేద పండితులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులు క్షేత్రంలో కొలువైన విజయశంకర బాల కనకదుర్గాదేవి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు, అభిషేకం చేశారు, తలంబ్రాలు సమర్పించారు.పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మిలను మాత సత్కరించి,వేద పండితులతో కలిసి ఆశీర్వచనాలు పలికారు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.మహా శివరాత్రి సందర్భంగా ఈ క్షేత్రాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించారు.

# నీలాద్రీశ్వరుని సన్నిధిలో ఎంపీ వద్దిరాజు దంపతుల పూజలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం భవన్నపాలెం సమీపాన కొలువైన స్వయంభు నీలాద్రీశ్వర స్వామి వారి ఆలయాన్ని బుధవారం వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి పుణ్య దంపతులు హెూమంలో పాల్గొని, శివలింగాన్ని పూలమాలలు, పంచామృతాలతో అభిషేకించి,గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని కండువాలతో గౌరవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆశీర్వచనాలు పలికారు.ఎంపీ రవిచంద్రతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుగ్గిదేవర వెంకట్ లాల్, యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# పేదల పక్షపాతి కాసాని ఐలయ్య: తమ్మినేని





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రాణం పోయేంతవరకు ప్రజల కోసమే పోరాడిన కాసాని ఐలయ్య పేద ప్రజల పక్షపాతి అని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం నాడు సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో సుందరయ్య భవనంలో ఇటీవల మరణించిన సిపిఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని ప్రసంగిస్తూ రైతు కూలీల, కార్మికుల, వృత్తిదారుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలకు ఐలయ్య నాయకత్వం వహించాడన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం అలుపెరగని పోరాటాలు చేశాడని, వేలాది మందికి ఇండ్ల స్థలాలు దక్కాయంటే ఆ ఘనత ఐలయ్యదేనని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వృత్తిదారులందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించాడన్నారు. పలుసార్లు అనారోగ్యానికి గురైనా, చివరకు క్యాన్సర్‌లాంటి జబ్బుకు గురైనా పోరాటబాట వదలలేదని, ఆయన మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు లోటని ఆయన ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకుపోవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ రైతు సంఘాలను, వృత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి రాజీలేని పోరాటాలు చేసిన ఐలయ్య జీవితం కమ్యూనిస్టులకు ఆదర్శం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులు, దోపిడీ వర్గాలపై పోరాడిన కాసాని గొప్ప పోరాటయోధుడని, ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగుదామని చెప్పారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ఐలయ్య చిత్రపటానికి తమ్మినేని పూలమాల వేయగా, నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, జిల్లావ్యాపితంగా వచ్చిన జిల్లా కమిటి, డివిజన్ కమిటి, మండల కార్యదర్శులు, పూర్తికాలం కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ గణపేశ్వర స్వామి సన్నిధిలో బీఆర్ఎస్ నేతల పూజలు

- **ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాళ పూజలు**







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలకేంద్రంలోని శ్రీ గణపేశ్వర స్వామి ఆలయాన్ని తాతా మధుసూదన్ గారు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఇంటూరి శేఖర్ గార్లతో కలిసి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు ఖమ్మం జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరిపై ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు , జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీలు

- ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు
- 40 ఏళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న గ్రామీణ క్రీడలు
- నేతాజీ యువజన సంఘం ను అభినందించిన డిప్యూటీ సీఎం
- నేరడ శివాలయంలో భట్టి దంపతుల ప్రత్యేక పూజలు





చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి సందర్భంగా చింతకాని మండలం నేరడ శివాలయం ప్రాంగణంలో నేతాజీ యువజన సంఘం ఏర్పాటు చేసిన రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం సతీ సమేతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేకంగా నేల శివాలయంలో పూజలు చేశారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరడ గ్రామంలో నలభై సంవత్సరాలు గా క్రీడలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. గ్రామీణ క్రీడలను బతికించడంలో నేతాజీ యువజన సంఘం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఎందరో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చిన నేరడ గ్రామంలోని నేతాజీ



యువజన సంఘం భవిష్యత్తులో మరింతగా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క దంపతులకు నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భట్టి విక్రమార్క దంపతులు కబడ్డీ పోటీలను తిలకించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యం, కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడపల్లి భాస్కర్, నేతాజీ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు దూసరి నేతాజీ, గ్రామ ఉపసర్పంచ్ దోసరి గోపాలరావు, పెరిక. ప్రభాకర్, షేక్ పులుస, గోగుల ఆదినారాయణ, కాటిరాల మహేశ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకా య వీర భద్రం, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప, కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, యువజన కాంగ్రెస్ నాయకుల అధ్యక్షు డు కంచమర్తి రామకృష్ణ, మందనపు శ్రీనివాస్ నేరడ గ్రామ అధ్యక్షు లు మంకెన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పెనుబల్లి శివాలయంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పూజలు





వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామంలో గల శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న సండ్ర వెంకటవీరయ్య ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకటవీరయ్యను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. తదనంతరం ఆలయంలో జరిగిన అన్నదానకు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, గోదా చెన్నారావు, కొప్పుల గోవిందరావు, బెల్లంకొండ చలపతిరావు, తన్నీరు కృష్ణ తదితరులున్నారు.

# ప్రజల్లో మమేకమైన కమ్యూనిస్టు నేత కాసాని

- భావితరాలకు ఆదర్శం అయిలయ్య జీవితం
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా టౌన్, కెరటం న్యూస్

ప్రజల్లో మమేకమైన నేత కాసాని అయిలయ్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం,జియంపిఎస్ ఆధ్వర్యంలో కాసాని అయిలయ్య సంతాప సభ నిర్వహించారు, అయిలయ్య చిత్రపటానికి జనవిజ్ఞాన వేదిక సీనీయర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన కాసాని అయిలయ్య సంతాప సభ లో రాంబాబు మాట్లాడుతూ పేదలు రైతుల కోసం తుది శ్వాస విడిచే వరకు అవిశ్రాంతంగా కృషి చేసిన యోధుడు అయిలయ్య అన్నారు. అనేక నిర్బంధాలు ఎదురుకున్ని సిపిఎం ను గ్రామ, గ్రామానికి విస్తరించడం లో అయిలయ్య త్యాగం వెలకట్టలేనిది అన్నారు, రైతు సంఘం నాయకుడు గా రైతు సమస్యలు పరిష్కారం కోసం, గొర్రెలు మేకలు పెంపకం దారులను సంఘటితం చేసిన పోరాటం లో అయిలయ్య ప్రత్యేకత సంతరించుకున్నారు అని అన్నారు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడు సాగు దారులకు మద్దతు గా అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర అయిలయ్య ది అన్నారు, మాజీ ఎంపిపి బొంతు సమత మాట్లాడుతూ కాసాని అయిలయ్య స్తానిక సంస్థల పరిపాలన లో ప్రజలకు ఉపయోగపడే విధంగా సమర్ధవంతంగా, నీతివంతమైన పాలన అందించడం లో ఆదర్శం గా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణారావు, గుమ్మా నరిసింహారావు , బాణాల శ్రీనివాసరావు తోట నాగేశ్వరరావు, ఎస్ కె జమాల్, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు,హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, నారి కొండ అమరేంద్ర, రుద్రాక్షల నరసింహాచారి,వడ్లమూడి మధు, రాచ్చబంట్టి బద్రీన్న, పారుపల్లి శ్రీనాథ్,సంక్రాంతి పురుషోత్తం, తోట కృష్ణవేణి, కామినేని రవి, దెవభక్తిని నరసింహారావు, మాడపాటి రాజేష్,ఎస్ కె పాషా ,ఓర్స సీతారాములు, అమరనేని కృష్ణ, నూకల వెంకటేశ్వరరావు, నర్వనేని ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట కి కనీస మద్దతు ధర చట్టం చేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మిర్చి పంటను సుగంధ ద్రవ్యలా జాబితా నుంచి తప్పించి, ఆహార పంటల జాబితాలో చేర్చి కనీస మద్దత్తు ధర చట్టం చేయాలని, ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. బుధవారం ఖమ్మం మిర్చి మార్కెట్ కార్యాలయంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ y. హనుమంతరావు ఏర్పాటు చేసిన అఖిల పక్ష రైతు సంఘాల సమావేశంలో మాటలుడుతూ,గత సంవత్సరం మిర్చికి కింటాకు 25000 ధర లభించినదని, రైతు లు ఈ సంవత్సరం మిర్చి పంటను పెద్ద ఎత్తున సాగు చేసారని, కాని పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గిన తరుణంలో ధరలు పతనం అయిన సందర్భంగా తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం పలు దఫాలు ఖమ్మం మిర్చి మార్కెట్ దగ్గర ఆందోళన చేసిన సందర్భంగా అలాగే ఇతర రైతు సంఘాలు కూడా ఆందోళన చేసిన నేపథ్యంలో ఈ రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్చి పంటకి కనీస మద్దత్తు ధర చట్టం చేయాలని తీర్మానం ను స్థానిక వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మార్చి లో జరిగే అసెంబ్లీ బడ్జెట్



సమావేశంలో బిల్లు పెట్టి తీర్మానం చెసి కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి చేయాలి అని డిమాండ్ చేసారు. అలాగే మార్కెట్ లో జరిగే అవకతవకలు గురించి మాట్లాడుతూ, జెండా పాటలో ఖరీదు దారులు అందరూ పాల్గొనే లా చూడాలి అని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 2శాతం కమీషన్ తీసుకోవాలని, కాట వేసేటప్పుడు ఖరీదు దారు పేచీ పెడితే చర్యలు తీసుకోవాలి అని, ఖాళీ సంచులుకి బస్తా కి 60 రూపాయలు చెల్లించాలి అని, కోల్డ్ స్టోరేజ్ లో పెట్టిన మిర్చి కి ఇచ్చే వడ్డీ లేని రుణం రూ.2 లక్షలు నుంచి 5 లక్షలకి పెంచాలని, రైతుల సమస్యలు పై పిర్యాదుల కు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు,పలు సమస్యల పై ఖరీదు దారులు, కమీషన్ దారులు, అఖిల పక్ష రైతు సంఘాలతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.అలాగే ఇతర రైతు సంఘాల చేసిన పలు డిమాండ్స్ పై మార్కెట్ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ అఖిల పక్ష రైతు సంఘాలు చేసిన పలు సూచనలు అమలు కు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఇతర సమస్యల వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారి ద్రుష్టికి తీసుకొని వెళ్లి, కలెక్టర్ గారి ద్వారా అన్ని పక్షాలతో సంయుక్త సమావేశం ఏర్పాటు చెసి రైతుల మెరుగైన సౌకర్యాలు వచ్చే టట్లు చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇంకా తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు మౌలానా, అడపా రామకోటయ్య, జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, మిడికంటి వెంకటరెడ్డి, సీతారాములు, జాతీయ నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, తెలంగాణా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు మీరా, మాస్ లైన్ అనుబంధ రైతు సంఘం సీనియర్ నాయకులు గుర్రం అచ్చయ్య, అధ్యక్షులు మలీదు నాగేశ్వరావు, కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు కోలేటి నాగేశ్వరావు, బందెల వెంకయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వరుని ఆలయంలో ఎమ్మెల్సీ తాతా మధు పూజలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నేడు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్సీ & బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఇవాళ ప్రత్యేక పూజలు చేశారు, దేవాలయంలో ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ



ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఇవాళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి దేవాలయానికి వచ్చిన ఇరువురికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, తీర్థాల గ్రామ మాజీ సర్పంచ్ బాలు నాయక్, ముత్యాల వెంకటప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.